W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

19-3-2025



## సీఎం ను కలిసిన గుమ్మడి నర్సయ్య

05

### గిరిజనుల సమస్యలపై వినతులు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అసెంబ్లీ ఛాంబర్‌లో గిరిజన నాయకుడు, కమ్యూనిస్టు యోధుడు, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సమస్యలు, గిరిజనుల హక్కులు, ప్రజా సంక్షేమ అంశాలు తదితర విషయాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు.





08

## గ్రూప్1లో ర్యాంకుతెచ్చుకున్న ఎస్ఐకి సన్మానం

ఇల్లందు పట్టణంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సందీప్ కుమార్ కి గ్రూప్ వన్ ఫలితాలలో 502 మార్కులు సాధించి మెరుగైన ర్యాంకు తెచ్చుకున్నందుకు ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్ర భాను, ఇల్లందు ఇన్స్పెక్టర్ బి సత్యనారాయణ ఎస్ఐ సందీప్ కుమార్ ని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్రబాబు మాట్లాడుతూ పట్టుదల, కృషి, క్రమశిక్షణ తో మనిషి తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని ఇల్లందు ఎస్పై సందీప్ కుమార్ నిరూపించారని అన్నారు.




# బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదంతో సంబరాలు

### ప్రభుత్వంపై వెల్లువిరిసిన హర్షాతిరేకాలు

04

ఖమ్మం, మహా

బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించడాన్ని పురస్కరించుకుని ఖమ్మంలో భారీ సంబరాలు నిర్వహించారు. ఖమ్మం నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పిలుపు మేరకు ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.

### ఉత్సాహంగా.. ఉల్లాసంగా

- జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ విజయోత్సవంలో నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరుల పాత్రను కొనియాడుతూ సభ జరిగింది.

- సభలో ప్రసంగించిన జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, నగర ఓబీసీ సెల్ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు జెర్రిపోతుల అంజని కుమార్ తదితరులు, ఈ రిజర్వేషన్ బిల్లు దేశంలోనే ఓ చారిత్రక ముందడుగు అని అభివర్ణించారు.



07

## థర్మల్ కేంద్రాలకు సరిపడా బొగ్గు రవాణా చేయాలి

- అన్ని ఏరియాల జీఎంలకు సీఎండీ ఎన్.బలరాం ఆదేశం
- విద్యుత్ డిమాండ్కు తగినట్లుగా బొగ్గు ఉత్పత్తి, రవాణా పెరగాలి
- అన్ని గనుల్లోనూ వేసవి జాగ్రత్తలు పాటించాలి
- ప్రతీ ఉద్యోగి 8 గంటల పాటు పనిచేసేలా చర్యలు తీసుకోండి
- కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాల్
- తయారీ ట్రయల్ రన్ విజయవంతంపై హర్షం

మహా పత్రిక
ANN తెలుగు



# ఖమ్మంలో బీజేపీ బలోపేతానికి మహాత్తర కార్యాచరణ

పార్టీ బలాన్ని పెంచేందుకు జాతీయ నేతల ఆశీర్వాదం

బీజేపీ విజయకేతనం ఎగరేయాలని కొత్త కార్యాచరణ

కార్యకర్తల ఐక్యతతో పార్టీ బలపరిచే మాస్టర్‌ప్లాన్.

**ఖమ్మం - మహా:** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన నెల్లూరి కోటేశ్వరరావు, తన పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే పార్టీ బలోపేతానికి కృషి ప్రారంభించారు. పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులను మర్యాదపూర్వకంగా కలుసుకుని, వారి సూచనలు, మార్గదర్శకాలను స్వీకరించారు. పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. కోటేశ్వరరావు తొలి విడతగా ప్రముఖ జాతీయ నేత, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల కో-ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డిని కలుసుకుని, పార్టీ అభివృద్ధికి సంబంధించి సుదీర్ఘ చర్చలు నిర్వహించారు. ఆయన నాయకత్వంలో పార్టీ బలోపేతానికి అవసరమైన ప్రణాళికలపై అవగాహన కలిగి, అనుసరించాల్సిన మార్గాల గురించి చర్చించారు. అంతేకాదు, రాష్ట్ర స్థాయి నాయకత్వాన్ని కూడా కలిసిన కోటేశ్వరరావు, ఖమ్మం జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేసే విధానాల గురించి మంతనాలు జరిపారు. జిల్లాలో పార్టీకి కొత్త ఉత్సాహం తీసుకురావాలని, కార్యకర్తలతో సమన్వయం పెంచి పార్టీని మరింత దృఢంగా నిలిపే విధంగా పనిచేయాలని అధిష్ఠానం సూచనలు అందించింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, "బీజేపీ సిద్ధాంతాలను, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తాను. పార్టీ పెద్దల ఆశీర్వాదంతో, కార్యకర్తల అండతో ఖమ్మం జిల్లాలో బీజేపీకి మరింత బలం చేకూరుస్తాను. బలమైన పార్టీ నిర్మాణమే మా ప్రధాన లక్ష్యం" అని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ పెద్దలతో చర్చించిన అనంతరం, జిల్లా స్థాయిలో కీలక నేతలు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో బీజేపీ బలోపేతం చేయడమే తన తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేసిన కోటేశ్వరరావు, ప్రతి గ్రామం, ప్రతి మండలంలో పార్టీ ఉనికిని మరింత బలంగా నిలబెట్టేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. "పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతాం. కార్యకర్తలతో మమేకమై, ప్రతి ఒక్కరినీ సమన్వయంతో నడిపించి బీజేపీకి ఖమ్మం జిల్లాలో శక్తివంతమైన భవిష్యత్తును అందిస్తాం" అని ధృడంగా చెప్పారు. ఖమ్మం జిల్లాలో బీజేపీకి బలం చేకూర్చేలా నూతన కార్యాచరణ త్వరలోనే ప్రకటించనున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో, జిల్లాలో పార్టీ ఆధిపత్యాన్ని పెంచేందుకు కోటేశ్వరరావు తీసుకోనున్న నిర్ణయాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## కాంగ్రెస్ పార్టీకి , రేవంత్ రెడ్డికి మాదిగ జాతి రుణపడి ఉంది

**కూసుమంచి, మార్చి 18, మహా:** తెలంగాణ మాదిగ జాతి కి సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని చెప్పిన మాట ప్రకారం ఇచ్చిన హామీని నెరవేరుస్తున్న ముఖ్యమంత్రిలు రేవంత్ రెడ్డికి మాదిగ జాతి తరపున ధన్యవాదాలు తెలియజేశారు . చేవెళ్ల డిక్లరేషన్ లో భాగంగా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి కోర్టు తీర్పు వచ్చిన రోజే అసెంబ్లీలో ప్రకటించి వెనువెంటనే క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి వారి యొక్క సూచనలు మేరకు ఏకసభ్య కమిషన్ను నియమించి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు తీసుకోవలసిన చర్యలు అన్నీ తీసుకుని అసెంబ్లీలో వర్గీకరణ పై చర్చ చేసి క్యాబినెట్ సమావేశంలో ఆమోదింపజేసి మాదిగలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని తెలియజేశారు . రానున్న రోజుల్లో జనాభా దామాషా ప్రకారం విద్య ఉద్యోగ రంగాలలోనే కాక చట్టసభలు మరియు నామినేటెడ్ పదవుల్లో కూడా మాదిగ జాతికి న్యాయం జరుగుతుందని గత 45



సంవత్సరాలుగా జరిగిన అన్యాయం తొలగిపోయి జనాభా దామాషా ప్రకారం అన్ని పదవుల్లోనూ మాదిగలకు వాటా లభిస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, మంత్రివర్గానికి కూసుమంచి మండల మాదిగ జాతి తరపున కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుకొండ. శ్రీనివాసరావుకృతజ్ఞతాభివందనాలు తెలియజేసినారు .

## వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు



**నేలకొండపల్లి, మార్చి 18 మహా:** వేసవి లో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ పేర్కోన్నారు. మంగళ వారం మండల పరిషత్ కార్యాలయం లో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పాలేరు డివిజన్ లో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు అప్రమతంగా ఉండాలని అన్నారు. ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా నీటిని వినియోగిస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆఫ్ ఇంచు కు మించి పైపులైన్ లు వేస్తే వారికి నోటీసులు అందించి వెంటనే తొలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు, మిషన్భగీరథ డీఈఈ ఓం ప్రకాష్, ఏఈ నరేష్, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతు గోస పట్టించుకోని పాలకులు



**నేలకొండపల్లి, మార్చి 18 మహా:** రైతుల గోస ను పట్టించుకోవటం లేదని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు పేర్కోన్నారు. మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవన్ లో మంగళవారం జరిగిన సంఘం మహాసభ లో ఆయన మాట్లాడారు... రైతుల కష్టం ను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని అన్నారు. రైతుల వ్యవసాయం కు ప్రోత్సాహాలు ఇవ్వకుండా...కార్పోరేట్ శక్తులకు రాయితీలు ఇస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్.చైర్మన్ మౌలానా, జిల్లా నాయకులు వెంకటరెడ్డి, కర్నాటి భానుప్రసాద్, రామకోటి, కుంచం బిక్షం, చిర్రా ప్రసాద్, పాల్తీయ శ్రీనివాసరావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, పోలంపల్లి నారాయణ, వల్లాల కృష్ణ, భూక్యా రాములు, బాలిన కృష్ణంరాజు, రేణుబాబు, మేకల పుల్లయ్య, ముత్యాల వెంకటేశ్వర్లు, బాలబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు బ్యాటరీ టెస్ట్

**ఇల్లెందు మార్చి18, మహా:** భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కాచినపల్లి బాలికల, కిన్నెరసాని బాలుర క్రీడా పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాలకు మంగళవారం ఇల్లందు మండల పరిధిలోని ఏ హెచ్ ఎస్ బొజ్జాయిగూడెం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనసరి నాగమణి ఆధ్వర్యంలో బ్యాటరీ టెస్ట్ నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి బాలురు 51 మంది బాలికలు 45 మంది మొత్తం 96 మంది హాజరయ్యారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**బోనకల్,మహా:** మండల పరిధిలోని రామాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మంగళవారం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.ఏ రోజు మెనూ ఆరోజు తప్పక పిల్లలకు వడ్డించాలని అన్నారు.అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు.వంటసామాగ్రిని పరిశీలించారు.మంచిగా వండుతున్నారా? కూరలు బాగున్నాయా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పిల్లలు చక్కగా భోజనాలు ఉన్నాయని సమాధానం చెప్పారు.మధ్యాహ్న భోజన రిజిస్టర్లు,రికార్డులు,విద్యార్థుల హాజరుపరిశీలించారు.విద్యార్థుల యొక్క ప్రగతిని ప్రత్యేకంగా పరిశీలించారు.

## ఏం పి పి ఎస్ ముత్తాపురం హెచ్ఎంకు సన్మానం



**ఇల్లెందు , మార్చి18,మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ మండల స్థాయి బెస్ట్ స్కూల్, బెస్ట్ కాంప్లెక్స్, బెస్ట్ ఎం ఈ ఓ,బెస్ట్ డి ఆర్ పి అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇల్లందు మండల స్థాయి ఉత్తమ పాఠశాలగా ఎంపికైన ఎం పి పి ఎస్ ముత్తారపుకట్ట పాఠశాల ఉపాధ్యాయులు కబ్బాకుల రవి ఆరెం రవి కుమార్ లకు మెమెంటో బహుకరించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వేంకటేశ్వర చారి, ఎ ఎం ఓ నాగరాజ శేఖర్ , ఇల్లందు మండల విద్యాధికారి, స్వామి ,జే బి ఎస్ ఇల్లందు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులులలిత పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# కూసుమంచిలో కాంగ్రెస్ సంబురాలు

**బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడం పై హర్షం..**

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి చిత్రపటాలకు పాలాభిషేకం**



**కూసుమంచి, మార్చి 18,మహా:** కూసుమంచి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన ఆమె మేరకు ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ భారత జోడు యాత్ర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదటిసారిగా కులగనను నిర్వహించి అసెంబ్లీలో 42 శాతానికి పెంచుతూ బీసీ రిజర్వేషన్లు అమలు చేసినందుకు బిల్లు ఆమోదం పొంది నేపథ్యంలో మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలో బీసీ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేశారు. కూసుమంచి మండల కేంద్రంలో గల రాజీవ్ చౌక్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. బాణాసంచా కలుస్తూ జై రాహుల్ గాంధీ, జై రేవంత్ రెడ్డి, జై పొంగులేటి, జై కాంగ్రెస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిరవేరుస్తూ, నేడు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ ధన్యవాదాలు తెలిపారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. ఈ చారిత్రక నిర్ణయం బీసీ వర్గాలకు కొత్త భరోసా అని అన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామని, ఈ చట్టం బీసీల మొదటి విజయమని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం పాలేరు నియోజకవర్గ నాయకులు చెన్న మోహన్ రావు మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రాజకీయ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతూ ఈరోజు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం పాలేరు నియోజకవర్గ నాయకులు చెన్న మోహన్ రావు తెలిపారు. ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయం అని ఆయన ప్రకటించారు. ఇదే సమయంలో ఈ బిల్లుకు బేషరతుగా మద్దతు తెలిపిన బిఆర్ఎస్, బీజీపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల నేతలకు సమస్త బీసీ సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్లు కంచర్ల సుధీర్ రెడ్డి, బొంగ నాయక్, ఏఎంసి మాజీ చైర్మన్ సెట్రామ్ నాయక్, మాజీ ఎంపీపీ ముత్తయ్య, మాజీ సర్పంచులు చెన్నా మోహన్ రావు, భారీ వీరభద్రం, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, చాట్ల పరశురాం, బీసీ నాయకులు అరవపల్లి జనార్ధన్ గౌడ్, కనతాలా నాగయ్య, భీష్మ చారి, గడ్డం గంగయ్య, బెల్లంకొండ కిరణ్, బెల్లంకొండ వెంకన్న, తంగేళ్ల చంద్రయ్య, గుడిపల్లి రాధాకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండా శ్రీనివాసరావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనారిటీ నాయకులు కార్యకర్తలు బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా వెంకటేశ్వర్లు



**కూసుమంచి, మార్చి 18, మహా:** ఆర్ఎస్ఎస్ నుండి బిజెపి పార్టీలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన కూసుమంచి గ్రామానికి చెందిన గడ్డం. వెంకటేశ్వర్లు వరుసగా రెండవ సారి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా బీజేపీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. తొలుత ఖమ్మం జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడిగా అనంతరం కూసుమంచి మండల పార్టీ కన్వీనర్‌గా తదుపరి పాలేరు నియోజకవర్గ ఒబీసీ ఇంచార్జ్‌గా అనంతరం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా బాధ్యతలు నిర్వహించారు. కాగా మరల వరసగా తన పనితీరు పై నమ్మకం ఉంచి రెండవ సారి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా పార్టీ బాధ్యతలు అప్పజెప్పడంతో ఆయన రాష్ట్ర,జిల్లా పార్టీలనాయకత్వానికి,కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం అశ్వారావుపేటలో రిలే నిరాహార దీక్షలు

**అశ్వారావుపేట, మార్చి 18, మహా:** అశ్వారావుపేటలో ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. స్థానిక రింగ్ రోడ్ సెంటర్ వద్ద జరిగిన దీక్షల్లో, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్ష ఫలితాలను ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యేంత వరకు నిలిపివేయాలి అనే డిమాండ్ తో ఉద్యమకారులు ఆందోళన చేపట్టారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన చట్టం రాకముందే రాష్ట్రంలో ఏ నియామక ప్రక్రియలు చేపట్టకూడదని కోరుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ రిలే నిరాహార దీక్షల్లో అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి, మండల కమిటీ నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ఉద్యమకారుల డిమాండ్లపై ప్రభుత్వ స్పందన కోసం ఎదురు చూస్తున్నారు.




# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం, మార్చి -18, మహా:** జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఓటర్ జాబితా సవరణపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలని, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమని, సరైన ఓటర్ జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ పేపర్లు ఎన్నికల వ్యవస్థకు కీలకమని అదనపు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా ఓటర్ జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే సమయంలో తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. జిల్లాలో ఫారం 6 క్రింద 4 వేల 734 దరఖాస్తులు రాగా, 3 వేల 267 నూతన ఓటర్లను నమోదు చేశామని, 943 దరఖాస్తులు తిరస్కరించామని, 550 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఫారం 7 క్రింద 3 వేల 352 దరఖాస్తులు రాగా, 2450 పరిష్కరించామని, 411 దరఖాస్తులు తిరస్కరించామని, 491 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఫారం 8 క్రింద 11 వేల 820 దరఖాస్తులు రాగా, 9వేల 573 పరిష్కరించామని, 1320 దరఖాస్తులు తిరస్కరించామని, 927 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఉన్న 1459 పోలింగ్



కేంద్రాలకు గాను ఈవిఎం గోడౌన్ లో 5 వేల 824 బ్యాలెట్ యూనిట్లు, 2 వేల 202 కంట్రోల్ యూనిట్ లు, 2 వేల 218 వివి ప్యాట్ లు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులు వ్యయ వివరాలు నమోదు చేయలేదని అదనపు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు, ఫిర్యాదులు, సూచనలు ఉన్న తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో బి.ఎస్.పి. పార్టీ ప్రతినిధి సి.హెచ్. నాగేశ్వర్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యా సాగర్, సీపీఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఎన్. నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి లింగా బోయిన సతీష్, టిడిపి పార్టీ ప్రతినిధి పి.టి.ఆర్. కృష్ణ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు పాత కాలువకు వారబందీ చేసే అధికారం లేదు



**కూసుమంచి, మార్చి 18, మహా:** పాలేరు రిజర్వాయర్ కింద ఫస్ట్ ఫేజ్ లో ఉన్న పాత కాలువకు వారబందీ ఇవ్వటం సరియైనది కాదని సిపిఎం పార్టీ, మరియు తెలంగాణ రైతు సంఘం అనేకసార్లు రైతాంగంతో కలిసి ప్రజా ప్రతినిధులకు,అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. అధికారులు ప్రజా ప్రతినిధులు కూడా పాత కాలువకు వారబందీ ఉండదని హామీ ఇచ్చారు. అలాగే మండల స్థాయిలో జరిగే సమీక్షసమావేశంలో ఇదే విషయం పత్రికల్లో స్టేట్మెంట్లు కూడా వచ్చాయి. కానీ వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా 14వ తారీఖున పాత కాలువకునీరు బంద్ చేయడాన్ని కూసుమంచి సిపిఎం పార్టీ, తెలంగాణ రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. పాలేరు పాతకాలవకు నీరు బంద్ చేసే హక్కు ఎవరికీ లేదని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా రైతాంగం చేసిన విజ్ఞప్తుల్ని హక్కులని కాలరాస్తూ అధికారులు తీసుకునే నిర్ణయం సరి అయింది కాదు. పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు చొరవ తీసుకొని రైతుల హక్కులను కాపాడాలని వారబందీ లేకుండా అధికారులను ఆదేశించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్,తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మత్రావు, ఎడవెల్లి రమణారెడ్డి డిమాండ్ చేశారు. పాతకాలం నీరు విడుదల చేయని పక్షంలొ గత సంవత్సరం మాదిరిగా రైతుల పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతారు అటువంటి పరిస్థితి రాకుండా ముందేపాలేరు పాత కాలువ రైతాంగంతో వారి పంటలు ఎండిపోకుండా వాళ్ళ హక్కులు కాపాడే విధంగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు.

## ఖమ్మం తాగునీటి సమస్యపై యుద్ధప్రతిపత్తి



**ఖమ్మం - మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు యువనేత తుమ్మల యుగంధర్ కృషి ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో, నేడు హైదరాబాదులో మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు జోన్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై, సమస్యలపై సమగ్ర అవగాహన పొందారు. ఖమ్మం నగరంలో గత కొన్ని సంవత్సరాలుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో, ప్రజలు రోజువారీ అవసరాలకు నీటి కొరతను ఎదుర్కొంటున్నారు. జల వనరుల అసమతుల్యత, పెరుగుతున్న జనాభా, నీటి సరఫరా వ్యవస్థలోని సాంకేతిక లోపాలు వంటి కారణాలతో ఈ సమస్య మరింత తీవ్రమైంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, తుమ్మల యుగంధర్ నేడు హైదరాబాదులో మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులతో సమావేశమై, సాంకేతిక సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా మార్గాలు, మూలాలను బలోపేతం చేయడం, కొత్త మౌలిక సదుపాయాల ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలను వీరు చర్చించారు. ముఖ్యంగా, నీటి సరఫరా వ్యవస్థలో ఆధునిక టెక్నాలజీ వినియోగం, ఫిల్టరేషన్ ప్లాంట్ల సామర్థ్యాన్ని పెంపొందించడం, లీకేజీల నివారణ వంటి అంశాలపై ప్రాధాన్యతనిచ్చారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో ప్రజలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు, స్థానిక నాయకులు, అధికారులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని యుగంధర్ పేర్కొన్నారు. ముఖ్యంగా, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ ప్రాజెక్టు ద్వారా మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా, ఆ ప్రణాళికను సమగ్రంగా అమలు చేయాలని సూచించారు.



## రియల్ ఎస్టేట్ ముసుగులో మోసం

### ముగ్గురుపై కేసు నమోదు


### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, మార్చి -18, మహా:** రియల్ ఎస్టేట్ ముసుగులో అక్రమాలకు పాల్పడుతూ అమాయకుల నుండి లక్షల రూపాయల దోచుకుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై సి సి ఎస్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం ఆర్బన్ మండలం అగ్రహారం ప్రాంతంలోని సర్వే నెంబరు 42/ఈ,42/ఈ ఈ లో తమకు సంబంధం లేని పలు ప్లాట్ల పై తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి పలువురికి విక్రయించి మోసం చేసిన మానుకొండ శ్రీనివాస్ (ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట) తల్లాపల్లి రాజగిరి, (ఖమ్మం టౌన్) సిలివెరూ రవి (శ్రీనివాస్ నగర్, ఖమ్మం) ప్రాంతానికి చెందిన ఈ ముగ్గురు కలసి 5 లక్షల రూపాయల వరకు మోసం చేశారని, అదేవిధంగా మరో ఇద్దరు నుండి 25 లక్షల వరకు తీసుకొని మోసం చేశారని ఖమ్మం పార్శిబందం ప్రాంతానికి చెందిన వినుకొండ మరియన్న ఫిర్యాదు చేయడంతో సీసీయస్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు విచారణ జరిపినట్లు తెలిపారు. ముఖ్యంగా భూములు, ప్లాట్లు కొనుగోలు చేసే ముందు సంబంధిత పత్రాలు సక్రమంగా వున్నది లేనిది క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించుకోవాలని సూచించారు. ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారులు/ భూమి యాజమానలు ప్లాట్ల అభివృద్ధి పేరుతో ఫైనాన్సర్ల నుండి డబ్బు తీసుకొని ఫైనాన్సర్లకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అదే ప్లాట్లను మరొకరికి జి పి ఎ చేసి డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదంతో ఖమ్మంలో సంబరాలు



**ఖమ్మం, మార్చి 18, మహా:** బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించడాన్ని పురస్కరించుకుని ఖమ్మంలో భారీ సంబరాలు నిర్వహించారు. ఖమ్మం నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పిలుపు మేరకు ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ విజయోత్సవంలో నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరుల పాత్రను కొనియాడుతూ సభ జరిగింది. దేశవ్యాప్తంగా ఎక్కడా అమలుకాని విధంగా, జనాభా లెక్కల ఆధారంగా బీసీలకు సరైన ప్రాధాన్యత కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం నాయకత్వం వహించిందని ప్రశంసించారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాతు రమేష్ రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు దొబ్బల సౌజన్య, కొత్త సీతారాములు, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, రాపర్తి శరత్, చామకూరి వెంకటనారాయణ, మందడపు లక్ష్మి మనోహర్, గజ్జెల్లి వెంకన్న తదితరులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చిందని హర్షం వ్యక్తం చేశారు.



ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన హక్కులు, నైతిక విలువలు అంటూ ఎంత ప్రచారం చేసినా, వాస్తవ పరిస్థితి మాత్రం విభిన్నంగా ఉంటోంది. తెలంగాణ రాష్ట్రంలోని వైరా మున్సిపాలిటీలో ఓ మూగ, చెవిటి మహిళా ఉద్యోగిని ఆరుగాలం వేధింపులకు గురి చేస్తూ, ఏడాదిగా పనులివ్వకుండా పక్కనపెట్టడం నైతికంగా, మానవతా పరంగా తీవ్ర దుస్థితిగా మారింది. జూనియర్ అకౌంటెంట్‌గా నియమితులైన ఆమెకు బాధ్యతలు అప్పగించకుండా కమిషనర్ వైఖరి తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఇదే సమయంలో, నిబంధనలకు విరుద్ధంగా మరో జూనియర్ అసిస్టెంట్‌ను అకౌంటెంట్‌గా కొనసాగిస్తూ, అధికార యంత్రాంగం తన ఇష్టారాజ్యాన్ని ప్రదర్శిస్తోంది.

# మూగ, చెవిటి మహిళపై తీవ్ర వివక్ష

వైరా మున్సిపాలిటీలో అధికారుల అక్రమాల పరంపర, వివక్షత తీరుపై ప్రజలు, ఉద్యోగ వర్గాలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ఒకవైపు అంగవైకల్యం కలిగిన వారికి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని చెబుతూనే, మరోవైపు ఇదే ప్రభుత్వం నియమించిన అధికారుల చేతిలో అవమానించబడడం దారుణం. ఈ వివక్షత వెనుక ఉన్న అసలు మర్మం ఏమిటి? మహిళా ఉద్యోగిని వెనుకబెట్టి, అక్రమ నియామకాలతో ఎవరికీ లాభం? మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఈ అన్యాయం పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వైరా మున్సిపాలిటీలో అధికారుల అన్యాయపూరిత చర్యలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. మూగ, చెవిటి మహిళా ఉద్యోగిని జూనియర్ అకౌంటెంట్‌గా నియమించినప్పటికీ, ఆమెకు ఇప్పటివరకు ఏ విధి నిర్వహణ బాధ్యతలు అప్పగించలేదు. గత ఎనిమిది నెలలుగా ఆమె కార్యాలయానికి వచ్చి ఖాళీగా కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది కేవలం నిర్లక్ష్యమేనా? లేకపోతే, అనుభవజ్ఞత కలిగిన మహిళను పక్కన పెట్టి, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నియామకాలను కొనసాగించాలనే కుట్రనా? ఈ వ్యవహారం ఇక్కడితో ఆగలేదు. అదే మున్సిపాలిటీలో నియమితులైన మరో జూనియర్ అకౌంటెంట్ సైతం మూడు నెలలుగా ఖాళీగానే ఉన్నాడు. కానీ, అదే సమయంలో ఇంజినీరింగ్ విభాగంలోని జూనియర్ అసిస్టెంట్‌ను అధికారిక ఉత్తర్వులు లేకుండా అకౌంటెంట్‌గా కొనసాగించడం అధికారుల కుట్రలను బయటపెడుతోంది. డెఫ్ అండ్ దం అయిన మహిళా ఉద్యోగిని కార్యాలయానికి రప్పించి, బాధ్యతలు అప్పగించకుండా నిర్లక్ష్యం చేయడం వెనుక ఏ అజెండా ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంగవైకల్యం ఉన్నవారిని ప్రోత్సహించాల్సిన ప్రభుత్వ విధానాలను అటకెక్కించి, ఆమెను అన్యాయంగా పక్కనబెట్టి వేధించడమేంటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. స్వయంగా జిల్లా అదనపు కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న వైరా మున్సిపాలిటీలోనే ఇలా జరుగుతుండటంతో, ఇక పల్లెల్లో మిగిలిన చిన్నచిన్న ఉద్యోగుల్లో న్యాయం ఎక్కడ దొరుకుతుంది? అనే భయాలు పెరుగుతున్నాయి.

**అధికారుల అన్యాయపు తీరు.. ఏడాది కాలంగా న్యాయం లేక వేదన**

**బాధ్యతలు ఇవ్వకుండా వేధింపులు.. నిబంధనలకు విరుద్ధంగా అక్రమాల పర్వం**

**అధికారిక ఉత్తర్వులు లేకుండా అకౌంటెంట్‌గా మరో వ్యక్తి ... కమిషనర్ తీరు వివాదాస్పదం**

## కమిషనర్ తీరుపై ఉద్యోగులలో అసహనం

ఇప్పటికైనా ఈ అన్యాయానికి అంతం పలకాల్సిన సమయం ఆసన్నమైంది. జిల్లా కలెక్టర్ దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలి. లేదంటే, అధికారుల ఇష్టారాజ్యానికి వ్యతిరేకంగా ఉద్యోగులు, ప్రజలు తీవ్ర స్థాయిలో ఆందోళన చేయాల్సిన పరిస్థితి వస్తుంది. అంగవైకల్యం ఉన్న మహిళను అవమానించడం ఎంత న్యాయసమ్మతం? కమిషనర్‌కు ఇదే ప్రశ్న అందరి నుంచీ ఎదురవుతోంది. ఇప్పుడు వేచిచూడాల్సింది ఏదంటేॐ% జిల్లా కలెక్టర్ ఈ వివక్షతకు ముగింపు పలుకుతారా? లేకపోతే, అధికారులు మరోసారి తమ కుయుక్తులతో విచక్షణారహితంగా వ్యవహరిస్తారా?



# సీఎంతో గుమ్మడి భేటీ

**ఖమ్మం - మహా:** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని అసెంబ్లీ ఛాంబర్‌లో గిరిజన నాయకుడు, కమ్యూనిస్టు యోధుడు, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సమస్యలు, గిరిజనుల హక్కులు, ప్రజా సంక్షేమ అంశాలు తదితర విషయాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గుమ్మడి నర్సయ్య గిరిజనుల భూసమస్యలు, పట్టాదారు హక్కులు, వనజీవనంపై ప్రభావాలు, స్థానిక అభివృద్ధి తదితర అంశాలపై సీఎంతో సమగ్ర చర్చ జరిపినట్టు సమాచారం. ప్రజా పోరాటాల ద్వారా నిలదొక్కుకున్న నర్సయ్య, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ చర్యలు ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో గిరిజనులకు పంచాయితీ రాజ్ హక్కులు, భూమి పంపిణీ, అటవీ హక్కుల చట్టం అమలు వంటి కీలక అంశాలపై చర్చ సాగినట్లు సమాచారం. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, ప్రజా సంక్షేమం నడిపించేలా తగిన చర్యలు తీసుకోవాలని గుమ్మడి నర్సయ్య కోరారు.

# బెల్ట్ షాప్‌పై ఆకస్మిక దాడి

## రూ. 25 వేల విలువైన మద్యం స్వాధీనం

**వైరా - మహా:** వైరా మండలం గన్నవరం గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడిలో సీఐ మమతారెడ్డి, ఎస్సై రత్న ప్రసాద్ రెడ్డి, ఎక్సైజ్ అధికారులు పాల్గొని, అక్కడ అక్రమంగా నిల్వ ఉంచిన రూ. 25,000 విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అధికారుల తనిఖీలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న దార మల్లికార్జునరావు అనే వ్యక్తి హస్తం ఉందని గుర్తించి, అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాన్ని నియంత్రించేందుకు కఠిన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ గ్రామాల్లో అనుమతులు లేకుండా నడుస్తున్న బెల్ట్ షాపుల గురించి పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ దాడితో గన్నవరం గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు. బెల్ట్ షాపుల మూలంగా యువత చెడుదారి పట్టే ప్రమాదం ఉందని, అధికారులు నిరంతరం తనిఖీలు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర మహాసభ

**ఖమ్మం, మార్చి 18:మహా:** తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మూడో మహాసభను విజయవంతం చేయాలని కార్మిక సంఘ నేతలు పిలుపునిచ్చారు. ఈ మహాసభ సందర్భంగా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా, రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను ఖమ్మం పాత బస్టాండ్ వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గోసు పుల్లయ్య మాట్లాడుతూ, భవన నిర్మాణ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక సంఖ్యలో ఉపాధిని కల్పించే రంగం భవన నిర్మాణ పరిశ్రమ అని, దేశవ్యాప్తంగా 25 కోట్ల మంది, రాష్ట్రంలో 30 లక్షల మంది ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ఈ మహాసభను మార్చి 25న మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్నామని, భవిష్యత్తులో కార్మికుల సమస్యలపై చర్చించి, పోరాట కార్యాచరణ రూపొందించేందుకు ఈ సభ వేదిక అవుతుందని తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో హాజరై మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పేరబోయిన వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు లెనిన్, టియుసిఐ ఖమ్మం ఏరియా కార్యదర్శి కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పీఎం శ్రీని రద్దు చేసి ఆ నిధులను ఐసిడిఎస్‌కు కేటాయించాలి

## అసెంబ్లీ సమావేశాల్లో పెట్టబోయే బడ్జెట్లో ఐసిడిఎస్‌కు నిధులు పెంచాలి: సిఐటియు

## కలెక్టర్ కార్యాలయం ముందు 48 గంటల నిరసన దీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 18,మహా:** ఐ సి డి ఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రేణి మొబైల్ సెంటర్స్ ను, జూన్లో ప్రవేశపెట్టబోయే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, వీటిని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ పంపించాలని, ఐసిడిఎస్ కు సరిపడ నిధులు కేటాయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ జె రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని జరుగుతున్న నిరసన దీక్షకు సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చేయమని వేలాదిమంది అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా నిరసన దీక్షలు చేస్తావుంటే, తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి మీ న్యాయమైన సమస్యలు పరిష్కరించేంతవరకు సిపిఎం పార్టీ మద్దతు తెలియజేస్తూ వీరు చేసే పోరాటంలో కూడా ప్రత్యక్ష భాగస్వామ్యం అవుతామని అన్నారు. అంగన్వాడి జిల్లా అధ్యక్షులు ఈసం వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సభలో, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ జే రమేష్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు పౌష్టికాహారం అందిస్తున్న డి సి డి ఎస్ సేవలను పేద ప్రజలకు దూరం చేయడానికి పిఎం శ్రీ అని మొబైల్ సెంటర్స్ అని జూన్ లో ప్రవేశ పెట్టబోయే నూతన జాతీయ విద్యా విధానం ఈ పథకాల పేరుతో అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న ప్రీస్కూల్ పిల్లలను తీసుకువెళ్లిన తర్వాత ఐ సి డి ఎస్ ను నిర్వీర్యం చేయడం కాదా? అని ప్రభుత్వా న్ని ప్రశ్నించారు . ఇప్పటికే ఈ పథకాలను వ్యతిరేకిస్తూ కర్ణాటక ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వం ఇతర ప్రభుత్వాలు వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖలు పంపాయని, తెలంగాణ ప్రభుత్వం తక్షణమే కేంద్ర ప్రభుత్వానికి ఈ అసెంబ్లీ సమావేశాల్లో లేఖలు పంపించాలని, లేనియెడల అంగన్వాడీలందరూ పెద్ద ఎత్తున




పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. అంగన్వాడీలకు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక హామీలు ఇచ్చారని ఇప్పటికీ అనేక పోరాటాలు ధర్నాలు చేసినప్పటికీ ఏ ఒక్క సమస్యను పరిష్కరించకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీలకు దీక్షాధన 18 వేల రూపాయలు తక్షణమే ఇవ్వాలని, ప్రమోషన్ పొందిన టీచర్స్ అందరికి పూర్తి జీతం చెల్లించాలని, పెండింగ్లో ఉన్న ఏరియర్స్ను చెల్లించాలని, మంత్రి సీతక్క ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ టీచర్లకు రెండు లక్షలు ఇవ్వాలని వస్తున్న జీతంలో ప్రతినెల సగం పెన్షన్ ఇవ్వాలని, ప్రతి నెల మొదటి వారంలో జీతాలు సుప్రీం కోర్టు ఆర్డర్ ప్రకారం కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న టి ఏ డి ఏ లు ఇవ్వాలని, టీ హెచ్ ఆర్ ఇచ్చి మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని, 24 డిమాండ్లను పరిష్కారం చేయాలని, ఇప్పటికే అనేకసార్లు మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలను ఎంపీలను కలిసి వినతి పత్రాలు ఇచ్చినా సమస్యలు పరిష్కరించలేదని ఆరోపించారు. ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ ఆఫీస్ ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు . ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ సహాయ కార్యదర్శులు కే సత్య, వీరన్న, గద్దల శ్రీనివాస్, అంగన్వాడి జిల్లా నాయకులు మరియు కళావతి రాధాకుమారి విజయశీల, కృష్ణవేణి, రాజ్యలక్ష్మి, రాధ ,అచ్చమ్మ , భవాని, సూరమ్మ, శకుంత,సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

### భారీ ధర్నాతో దిగివచ్చిన డిడబ్ల్యుఒ.....

డిడబ్ల్యుఒ ధర్నా వద్దకు రావాలని,సమస్యలపై వినతి పత్రం తీసుకుని స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలక్టరేట్ ప్రధాన ద్వారం ముట్టడి చేసిన సందర్భంలో డిడబ్ల్యుఒ అంగన్వాడీ యూనియన్ నాయకత్వంతో చర్చలు జరిపిరు. సమస్యలపై వినతి పత్రం తీసుకున్న డిడబ్ల్యుఒ మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న ఇంటి అద్దెలు,వేతనాలు వెంటనే మంజూరు చేస్తానని,ప్రభుత్వం ఒంటిపూట స్కూల్స్ పెట్టాలని ఇచ్చిన సర్క్యులర్ అమలు చేస్తామని,ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు.

## జీవిత బీమా పై 18 శాతం జీఎస్టీ తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటి..?



**ఖమ్మం - మహా:** ఆరోగ్య బీమా పై 18 శాతం జీఎస్టీ భారం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో మంగళవారం ప్రశ్నించారు. తద్వారా రాష్ట్రాలకు ప్రయోజనాలు చేకూర్చేందుకు ఎలాంటి విధానాలు అవలంబిస్తారని వివరాలు కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.బీమా విధానాల అమలుపై కేంద్ర ప్రభుత్వ పూర్తిస్థాయి నియంత్రణ ఉందని అన్నారు. జీఎస్టీ రేటు తగ్గిస్తే పాలసీదారులకు ప్రయోజనం చేకూరుతుందని.. పోటీ మార్కెట్లో భావిస్తున్నారని తెలిపారు. అన్ని సేవలు, వస్తువులపై జీఎస్టీ రేట్ల మినహాయింపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సభ్యులతో కూడిన రాజ్యాంగ సంస్థ అయిన జీఎస్టీ కౌన్సిల్ నిర్దేశిస్తుందని అన్నారు. 2024 సెప్టెంబర్ లో ఢిల్లీలో జరిగిన జీఎస్టీ 54వ కౌన్సిల్ సమావేశం సూచన మేరకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (జీఓ ఎం) ఏర్పాటు కాగా..2024 డిసెంబర్ లో జై సల్మేర్ లో జరిగిన 55వ సమావేశంలో.. మంత్రుల బృందం సిఫార్సులను ఖరారు చేయడానికి కౌన్సిల్ మరింత సమయం కోరింది.

## సాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



**ముదిగొండ - మహా :** యాసంగిలో రైతులు సాగుచేసిన వరి,మొక్కజొన్న పంటలకు సాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆర్డిఓ గరిడి నరసింహారావు అన్నారు.మండలపరిధి మాదాపురంలో మంగళవారం ఆయన పర్యటించారు.ఈసందర్భంగా పంట పొలాలను క్షేత్రస్థాయిలో ఆయన సందర్శించి పరిశీలించారు. ఆర్డిఓ రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎస్సారెస్పీ కాల్వ ద్వారా సాగర్ జలాలు అందించి చెరువు,కుంటలను నింపాలని రైతులు ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు.ఎస్సారెస్పీ కాలు ఉన్నంతవరకు కూసుమంచి మండల రైతులు సాగునీళ్లు రానివ్వకుండా కాల్వలో కట్టలు వేస్తున్నారని,పూర్తిస్థాయిలో ఎస్సారెస్పీ కాలువ తీయకుండా వదిలి వేయటంతో నీళ్లు అందగా పంటలు ఎండిపోతున్నాయని,ఆర్డిఓ ముందు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ వాపోయారు, పూర్తిస్థాయిలో ఎస్సారెస్పీ కాలువ తవ్వించి సాగర్ జలాలు అందించి పంటలను కాపాడాలని రైతులు ఆర్డీఓకి వివరించారు.పంటలకు నీటి సమస్య లేకుండా చూడాలని,గ్రామ స్థాయి సాగునీటి కమిటీకి ఆర్డిఓ జి నరసింహారావు సూచించారు. ఆయన వెంట ఏఓ టి వేణుయాదవ్,తహశీల్దార్ కొక్కుల సునీత ఎలిజిబెత్,ఆర్ఐ ఎస్కె వహీదాసుల్తానా పలువురు రైతులు ఉన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలని సందర్శించిన ప్రథమ శ్రేణి న్యాయమూర్తి

**మహా భద్రాచలం:** భద్రాచలం పట్టణం చర్ల రోడ్ లో గల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, మరియు జూనియర్ కళాశాలని భద్రాచలం జ్యూడిషియల్ ప్రథమశ్రేణి న్యాయమూర్తి వి. శివనాయక్ సందర్శించారు. ఈ సందర్బంగా కళాశాలలోని పలు సమస్యలను అక్కడ విద్యార్థినులు న్యాయమూర్తికి వివరించారు. అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు తరగతి గదులు, , డార్మెటరీ గదులు, మంచినీటి సౌకర్యాలు పరిశీలించి, న్యాయమూర్తి బాధ్యులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏప్రిల్ 20 నుంచి ఓపెన్ స్కూల్ పరీక్షలు



**ఇల్లెందు,మార్చి18, మహా:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యం లో పదో తరగతి, ఇం టర్మీడియట్ పరీక్షలు వచ్చేనెల 20 నుంచి నిర్వ హించనున్నట్లు భారత్ హై స్కూల్ హెడ్ మాస్టర్ మోహన్ రావు తెలిపారు. పది, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ఏప్రిల్ 20నుంచి 26వ తేదీ వరకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2-30గంటల నుంచి 5-30గం టల వరకు జరుగుతాయని వెల్లడించారు. అలాగే, ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఏప్రిల్ 26నుంచి మే 3వ తేదీ వరకు నిర్వహిస్తా మని తెలిపారు.

## మానవ అక్రమ రవాణా నిరోధంపై అవగాహన

**బోనకల్, మహా:** మానవ అక్రమ రవాణాలేని,బాల్యవివాహరహిత మరియు బాలలపై లైంగిక దాడులు లేని సురక్షిత గ్రామాలను నిర్మించడానికి అందరూ కలిసికట్టుగా సహకరించాలని పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు పిలుపునిచ్చారు,స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక గోవిందాపురం ( ఎల్) ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని,నివారించడానికి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.అక్రమ రవాణాదారులు వివిధ రకాల రూపాలలో నిత్యం మనకు కనిపించకుండా మన చుట్టూనే ఉంటారని కావున తెలిసిన వారిని తెలియని వారిని కూడా గమనించాలని ఏ విధంగానైనా అక్రమ రవాణాకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

మహా పత్రిక
ANN తెలుగు

# థర్మల్ కేంద్రాలకు బొగ్గు రవాణా చేయాలి

## అన్ని ఏరియాల జీఎంలకు సీఎండీ ఎన్.బలరాం ఆదేశం

- విద్యుత్ డిమాండ్కు తగినట్లుగా బొగ్గు ఉత్పత్తి, రవాణా పెరగాలి
- అన్ని గనుల్లోనూ వేసవి జాగ్రత్తలు పాటించాలి
- ప్రతీ ఉద్యోగి 8 గంటల పాటు పనిచేసేలా చర్యలు తీసుకోండి
- కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ట్రయల్ రన్ విజయవంతంపై హర్షం

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 18, మహా:** తెలంగాణతో పాటు దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా పెంచాలని సంస్థ సీఎండీ ఎన్.బలరాం పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందరూ జీఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

సింగరేణితో ఇంధన ఒప్పందం ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు రోజుకు కనీసం 50 ర్యాకుల వరకు బొగ్గును రవాణా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రక్షణతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. అలాగే ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అన్ని గనుల్లోనూ వేసవి జాగ్రత్త చర్యలను పాటించాలన్నారు. ముఖ్యంగా చల్లటి నీటిని అందుబాటులో ఉంచడం, మజ్జిగ సరఫరా కు ఏర్పాట్లు చేసుకోవడం, రెస్టు షెల్టర్ల వద్ద కూలర్లను , అన్ని యంత్రాల్లో ఏసీ సరిగా పనిచేస్తుందా? లేదా? పరిశీలించాలన్నారు. రానున్న మూడు నెలల్లోనూ విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి, రవాణాకు విఘాతం కలగకుండా అన్ని కాంట్రాక్టులను ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ ఏడాది నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను ముందే చేరుకున్న కిష్టారం ఓసీ, పీకే ఓసీ–4, జీడీకే–5 ఓసీ, ఆర్జీ ఓసీ–2, ఆర్ కే –6 ఇంక్లైన్, ఆర్కే న్యూటెక్, ఎస్సార్పీ ఓసీ–2 గనుల అధికారులు, కార్మికులకు అభినందనలు తెలిపారు. ఆస్తుల పరిరక్షణకు ఎస్టేట్స్, రక్షణ విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆక్రమణలు చేస్తున్న వారిపై చట్ట ప్రకారం



కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంపెనీలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగి కూడా భోజన విరామం మినహా మిగిలిన 8 గంటల సమయాన్ని పూర్తిగా కంపెనీ అభివృద్ధికి, ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేసేలా ప్రతీ ఒక్క అధికారి చైతన్య పరచాలని పునరుద్ఘాటించారు. డ్యూటీల విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నా, మస్టర్ పడి బయట తిరుగుతున్నట్లు తెలిసినా వారిపై వెంటనే క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వాళ్లు ఎవరైనా సరే ఉపేక్షించొద్దన్నారు. కంపెనీ మరో వందేళ్లు మనుగడ సాగించాలంటే పని సంస్కృతి మరింత మెరుగవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

### ట్రయల్ రన్ విజయవంతంపై హర్షం....

ఎస్టీపీపీలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ట్రయల్ రన్ విజయవంతం అవడం పట్ల సీఎండీ హర్షం వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లోనే పూర్తిస్థాయిలో మిథనాల్ ఉత్పత్తి చేసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# ప్రజలు యస్.బి.ఐ లైఫ్‌ను ఆదరించాలి

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 18 , మహా:** కొత్తగూడెం యస్.బి.ఐ పోస్టాఫీస్ బ్రాంచ్ గతంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుడు వారి పిల్లల కోసం ఐదు సంవత్సరాల యస్.బి.ఐ లైఫ్ ప్రీమియం తీసుకొని ఒక సంవత్సర కాలం ప్రీమియం చెల్లించారు. అనుకోకుండా ఒక ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. మరణించిన ఆయన కుటుంబానికి ఈ పాలసీ ద్వారా ఇరువై లక్షల రూపాయలు చెక్కును ఆయన భార్యకు రీజనల్ మేనేజర్ సత్యనారాయణ బుధవారం అందిం చారు. ఈ సందర్భంగా ఆర్ ఎం సత్యనారాయణ మాట్లాడుతూ, వారి పిల్లల కోసం పాలసీ కట్టి ఒక ఏడాది అవుతుందని, మిగిలిన నాలుగు సంవత్సరాలకు కట్టవలసిన అవసరం లేదని, వారి పిల్లలకు పద్దెనిమిది ఏళ్ళు నిండిన వెంటనే పాలసీ మ్యే చురిటి వాల్యూ రావడం జరుగుతుందని, యస్.బి. ఐ పాలసి కట్టిన




కా స్టమర్లు ప్రతి ఏడాది ప్రీమియంను యాక్టీవ్ గా ఉంచుకొని తమ కుటుంబాలకు భరోసా ఇవ్వాల ని, ప్రజలంతా కూడా ఈ పాలసీని సద్వినియోగం చేసుకోవాలని ఆర్.యం సత్యనారాయణ కోరారు.

# బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా గుగులోతు నాగేశ్వరరావు నియామకం



**బోనకల్,మహా:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బోనకల్లు గ్రామానికి చెందిన బిజెపి పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు నాగేశ్వరరావుని రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా నియమించారు.గత కొన్ని సంవత్సరాలుగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించిన రాష్ట్ర నాయకత్వం గుగులోతు నాగేశ్వరరావు ను రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా నియమించడం పట్ల నాగేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న రోజుల్లో పార్టీని మరింతగా ప్రజలకు చేరువ చైయడంతో పాటు రానున్న స్థానికసంస్థల ఎన్నికలలో పార్టీని విజయపథంలో నడిపించడానికి కృషి చేస్తానాని , గత 15 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కి చేస్తున్న కృషిని గుర్తించి ఈ పదవికి ఎంపిక చేసిన రాష్ట్ర నాయకత్వానికి ముఖ్యంగా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి సహకరించిన జిల్లా నాయకులకు నూతన జిల్లా అధ్యక్షునికి అందరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముమ్మందు పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చైయడంతో పాటు అధికార పార్టీ చేస్తున్న ప్రజావ్యతిరేకతను ఎండగడుతూ ప్రజలకోసం పనిచేస్తానని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, నరేంద్ర మోడీ సారధ్యంలో భారతదేశం అభివృద్ధి చెందుతుందని, పేద ప్రజల కోసం భారతీయ జనతా పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని,సంక్షేమ పథకాలే పార్టీని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తెస్తుందని నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ముగిసిన రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు అంకమ్మ జాతర ఉత్సవాలు



**నేలకొండపల్లి, మార్చి 18 మహా :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం లో నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలు మంగళవారం రాత్రి ముగిశాయి. శ్రీ అంకమ్మ జాతర సందర్భంగా నిర్వహాకులు తెలంగాణ–ఏపీ రాష్ట్రాల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ నెల 16 నుంచి పోటీలు ఉత్సాహాభరితంగా సాగాయి. ఈ పోటీలలో ఏపీ కి చెందిన టీమ్లు పోటీపడ్డాయి. మెదటి బహుమతి విజేతలకు రూ.30 వేల నగదు ను అందించారు. ఈ పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున క్రీడాభిమానులు హాజరయ్యారు. శ్రీ అంకమ్మ జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. మూడు రోజుల పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వహాకులు ఈవూరి శ్రీనివాసరెడ్డి, ఆకుల మల్లేశ్వరరావు, కనమర్లపూడి రాము, తుమ్మా ధనమూర్తి, చౌడపు నాగేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వర్లు, అమరగాని యల్లయ్య, చౌడపు లక్ష్మినారాయణ, గుంజి రవి పాల్గొన్నారు.

# పదో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

**ముదిగొండ మహా :** ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతతో విద్యా,ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన ముదిగొండలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరం మంగళవారం పదో రోజుకు చేరింది. ఈసందర్భంగా ఎంజెఎఫ్ మండల నాయకులు రాయబారపు నాగబాబు దీక్ష శిబిరం సందర్శించి సంఘీభావం ప్రకటించారు.అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ మాట్లాడుతూ మాదిగ,మాదిగ ఉప కులాలకు సమన్యాయం,సామాజిక న్యాయం రాష్ట్ర ప్రభుత్వం చేయాలన్నారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం మాదిగ జాతికి న్యాయం జరిగే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి ఎల్ బద్రంమాదిగ,వల్లభి గోపాలరావు మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావుమాదిగ,యువసేన మండల అధ్యక్షులు నారపొంగు జానీ,ఎంఎస్పి మండల అధికార ప్రతినిధి కట్టకూరి సురేష్,నాయకులు రాయబారపు నాగరాజు,జొన్నలగడ్డ నాగమాదిగ, బొడ్డు మహేష్ మాదిగ,సూరపల్లి ఉపేందర్ మాదిగ,నారపొంగు శ్రీను మాదిగ,రాయల రామారావుమాదిగ,ఎల్ సుందర్రావుమాదిగ, చేకూరి బాలకృష్ణ,మధు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ 1లో ర్యాంకుతెచ్చుకున్న ఎస్ఐకి సన్మానం




**ఇల్లెందు మార్చి18, మహా:** ఇల్లందు పట్టణంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సందీప్ కుమార్ కి గ్రూప్ వన్ ఫలితాలలో 502 మార్కులు సాధించి మెరుగైన ర్యాంకు తెచ్చుకున్నందుకు ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్ర భాను, ఇల్లందు ఇన్స్పెక్టర్ బి సత్యనారాయణ ఎస్ఐ సందీప్ కుమార్ ని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్రబాబు మాట్లాడు తూ పట్టుదల, కృషి, క్రమశిక్షణ తో మనిషి తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని ఇల్లందు ఎస్సై సందీప్ కుమార్ నిరూపించారని,అన్నారు పోలీసు ఉద్యోగం చేస్తూ కూడా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యి గ్రూప్ వన్ లో అత్యధిక మార్కులు సాధించడం చాలా అభినందించ తగిన విషయం అని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, సెల్ఫోన్లకు ఆన్లైన్ బెట్టింగ్లకు అలవాటు పడకుండా ఎస్సై సందీప్ కుమార్ ని ఆదర్శంగా తీసుకొని యువత మంచి ప్రవర్తనతో ఉండి ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగ పర్చుకొని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి కార్యాలయం సిబ్బంది సందీప్ కుమార్ ని అభినందించారు.

## విద్యుత్ భద్రతపై అవగాహన



**ఖమ్మం - మహా:** విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ఉద్యోగులకు భద్రతా చర్యలపై అవగాహన పెంచడం, వారికోసం అత్యాధునిక భద్రతా పరికరాలు అందుబాటులో ఉంచడం ప్రధాన లక్ష్యంగా ఖమ్మం సర్కిల్ విద్యుత్ శాఖ ముందడుగు వేస్తోంది. ఈ మేరకు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు అత్యంత జాగ్రత్తతో విధులు నిర్వహించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. విద్యుత్ ప్రమాదాల నివారణలో భాగంగా, ఫీల్డ్ సిబ్బందికి అన్ని రకాల భద్రతా పరికరాలు అందుబాటులో ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. హెల్మెట్, గ్లోవ్స్, పోర్టబుల్ ఎర్తింగ్ షార్ట్, సర్క్యూట్ కిట్లు, సేఫ్టీ షూస్, ఇన్సులేటెడ్ టూల్స్, వోల్టేజ్ డిటెక్టర్ వంటి పరికరాలను అందిస్తూ, వారికి నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. భద్రతా నిబంధనలను అన్ని స్థాయిల్లో కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి ఉద్యోగి భద్రతా ప్రమాణాలను సమర్థవంతంగా పాటించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు.

## మధ్య గేటు ప్రాంతంలో ఆర్ యుబి నీ నిర్మించాలి

**ఖమ్మం అర్బన్ - మహా:** ఖమ్మం నగరంలో నీ మధ్య గేట్ ప్రాంతం లో ఆర్ యు బి నీ వెంటనే నిర్మించాలని త్రీ టౌన్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుండాల కృష్ణ,కమిటీ అధ్యక్షులు సన్నే ఉదయ్ ప్రతాప్ డిమాండ్ చేశారు. మధ్య గేటు ప్రాంతంలో ఆర్ యు బి నీ నిర్మించాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం త్రీ టౌన్ పరిరక్షణ కమిటీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ల ఆధ్వర్యం లో అఖిల పక్ష పార్టీల ప్రతినిధులు బడ్జెట్ హోటల్ నుండి గేటు వరకు ర్యాలీ నిర్వహించి గేటు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాంతం లో గేటు వేసి ఉంచడం వల్ల వన్ టౌన్ ప్రాంతానికీ, త్రీ టౌన్ ప్రాంతానికి సంబందాలు తెగిపోయాయని తెలిపారు. ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వ్యాపారాలు కుదేలైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య వల్ల వ్యాపార కూడలి గా వున్న వన్ టౌన్, త్రీ టౌన్ ప్రాంతాలతో పాటు పనుల నిమిత్తం అటుగా వెళ్ళే ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఈవిషయమై తగు చర్యలు తీసుకొని ఆర్ యు బి నీ వెంటనే నిర్మించాలని కోరారు. అనంతరం హైదారాబాద్ నుండి ఈ సమస్య ను తెలుసుకొనేందుకు వచ్చిన రామారావు కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు,సిపిఎం బాధ్యులు యర్రా శ్రీకాంత్,యర్రా శ్రీను, సిపిఐ బాధ్యులు నూనె శశిదర్ లతో పాటు వ్యాపార వర్గాల బాధ్యులు పాల్గొన్నారు.



# సీఎంవో గా సింగరేణి కంపెనీ వైద్యాధికారే కొనసాగుతారు

## సింగరేణి అధికారుల సంఘం(సీఎంవోఏఐ) స్పష్టీకరణ

### కొత్త బొగ్గు బ్లాక్ ల కోసం యాజమాన్యం, ప్రభుత్వం కృషి చేయాలని వినతి




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 18, మహా:** సింగరేణిలో 42 వేల ఉద్యోగుల వైద్య సేవలకు సంబంధించిన పరిపాలన బాధ్యతలు నిర్వర్తించే ముఖ్య వైద్యాధికారి (చీఫ్ మెడికల్ ఆఫీసర్) పోస్టులో సంస్థలో పనిచేస్తున్న వైద్యాధికారులే మున్ముందు కూడా కొనసాగుతారని బొగ్గు గని అధికారుల సంఘం (సీఎంవోఏఐ) అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీ పతి గౌడ్, పెద్ది నర్సింహులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయంలో సింగరేణి వైద్యాధికారులు ఎలాంటి అపోహలకు, ఆందోళనకు గురి కావొద్దని వారు కోరారు.

కార్మికులకు అందించే వైద్య సేవలను కార్పోరేట్ స్థాయిలో తీర్చిదిద్దాలన్న యాజమాన్యం ఆకాంక్షలను వీలైనంత త్వరగా సాకారం చేసే క్రమంలో విలువైన సలహాలు, సూచనలు అందించే బాధ్యతలను మాత్రమే చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ (సీఎంఎస్) గా పనిచేసే వారు నిర్వర్తిస్తారన్నారు.

గత 136 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితం అవుతూ బొగ్గు ఉత్పత్తిలో ఉన్న మన సంస్థను రానున్న రోజుల్లో ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లోనూ విస్తరించేందుకు యాజమాన్యం అనేక కార్యక్రమాలు చేపడుతోందని గుర్తుచేశారు. ముఖ్యంగా పునరుద్పాదక ఇంధన వనరుల రంగంలోకి, అరుదుగా లభించే ఖనిజ వనరుల రంగంలోకి సింగరేణి విస్తరించే విషయంలోనూ అంతర్జాతీయంగా పేరు గడించిన ప్రైజ్ వాటర్ కూపర్, డెలాయిట్ లాంటి సంస్థలను కన్సల్టెంట్లుగా నియమించుకొని సేవలు తీసుకుంటున్న విషయాన్ని వారు గుర్తుచేశారు.

ఇదే తరహాలో కంపెనీలో కార్పోరేట్ తరహా వైద్యాన్ని అన్ని ఏరియాలకు విస్తరించాలన్న లక్ష్యాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి సీఎంఎస్ కృషి చేస్తారన్నారు. అధికారుల సంఘం తరపున సంస్థ ప్రయోజనాలతోపాటు అధికారులు హక్కుల పరిరక్షణకు ఎప్పుడూ ప్రయత్నిస్తామని స్పష్టం చేశారు.

అదే సమయంలో సింగరేణి ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత యాజమాన్యంపైన, ప్రభుత్వం పైనా ఉందని వారు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ రాష్ట్ర, దేశ ఇంధన అవసరాల కోసం రానున్న రోజుల్లో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేపట్టాలని నిర్ణయించిందని, కానీ మన రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనుల్లో నిక్షేపాలు త్వరితగతిన తగ్గుతున్న నేపథ్యంలో కొత్త బొగ్గు బ్లాక్ ల సాధన కోసం యాజమాన్యం వేలంలో పాల్గొనాలని తమ సంఘం తరపున కోరినట్లు తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా సానుకూల నిర్ణయం తీసుకోవాలని వినతిపత్రం సమర్పించామన్నారు. అలాగే కోల్ ఇండియా లోని అధికారులకు చెల్లించిన విధంగానే 2022-23 సంవత్సరపు పీఆర్పీని సింగరేణి అధికారులకు కూడా వెంటనే చెల్లించేలా యాజమాన్యాన్ని ఆదేశించవలసినదిగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. సీఎండీ బలరాం కూడా పూర్తిస్థాయిలో పీఆర్పీ చెల్లింపు విషయంలో సహకరిస్తున్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రెచ్చిపోతున్న ఇసుక మాఫియా



**ముదిగొండ మహా :** మండలంలో పెద్దమండవ,గంధసిరి మున్నేరుల నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తూ రెచ్చిపోతున్న ఇసుక మాఫియా రెవెన్యూ అధికారుల సైతం లెక్క చేయని వైనం మంగళవారం న్యూలక్ష్మీపురం వద్ద జరిగింది. గంధసిరి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఇసుక అక్రమ రవాణా చేస్తూ ఖమ్మం వైపు వెళుతూ న్యూలక్ష్మీపురం వద్ద తహశీల్దార్ కొక్కుల సునీతఎలిజిబెత్,రెవెన్యూ సిబ్బంది ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అకమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లు గమనించి ఇసుక ట్రాక్టర్లు పట్టుకునేందుకు కారును అడ్డం పెట్టగా వాహనాన్ని తప్పించుకొని ఇసుక అక్రమార్కుడు అతివేగంగా వెళ్లి అక్రమ ఇసుక డంపు వద్ద అధికారులు చూస్తుండగానే పట్టపగలు ఇసుక డంపు చేసి పారిపోతున్న ఇసుక అక్రమార్కుని చూసి రెవెన్యూ అధికారులు నివ్వరుపోయారు. దీంతో రెవెన్యూ అధికారులు ఏం చేయాలో తెలియక మిన్నుకుండిపోయారు. మండలంలో ఇసుక అక్రమార్కులు అధికారులకు సైతం చుక్కలు చూపిస్తున్నారు. రాత్రి,పగలు అనే తేడా లేకుండా 24 గంటలు ఇసుక అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వ ధనాన్ని దండుకుంటున్నారు. అధికారులు మాత్రం పత్రికల వచ్చిన రోజే హడావుడి చేస్తారు. మిగతా రోజులన్నీ అంతా మామూలుగా చూస్తూ ఉండిపోతున్నారు. మండలంలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేదెవరు.?.. అక్రమ రవాణా నిర్మూలనకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్న, ఆ ప్రయత్నాలు తాత్కాలికంగానే ఉపశమనమే తప్ప,శాశ్వత ప్రయోజనం వైపు అక్రమ రవాణా అడ్డుకట్టకు అడుగులు పడటం లేదని ప్రజల నుండి అభిప్రాయాలు వ్యక్తంమవుతున్నాయి. ఏదేమైనా ఇసుక అక్రమ రవాణాపై అధికారులు దృష్టి పెట్టి నిర్మూలన చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

FOLLOW: @ANNTELUGU
19-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# వ్యవసాయానికి విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

## అన్ని వ్యవసాయ భూముల్లో నీటి గుంతల త్రవ్వకాలు చేపట్టాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 18 , మహా:** జిల్లావ్యాప్తంగా పోడు వ్యవసాయం చేసే రైతులకు నీటి సౌకర్యం కొరకు విద్యుత్తు లైన్ ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని పోడు వ్యవసాయంకు విద్యుదీకరణ, ఉపాధి హామీ పనుల పురోగతి, త్రాగునీటి సంరక్షణ చర్యలు, మొక్కల పెంపకం, ఇంకుడు గుంతలు త్రవ్వకాలు, మీసేవ దరఖాస్తులు, ధరణి మరియు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోడు పట్టాలు పొందిన రైతులు వ్యవసాయం చేయడానికి వీలుగా నీటి వసతి కల్పించుటకు గాను వ్యవసాయ భూములకు విద్యుదీకరణ కు అవసరమైన లైన్ల ఏర్పాటుకు అటవీశాఖ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో తగిన ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఎక్కడ అయితే విద్యుత్తు లైన్లు అవసరమో పంచాయతీ సెక్రటరీ గుర్తించి, విద్యుత్ లైన్ల మంజూరుకు అవసరమైన పత్రాలు మరియు గ్రామసభ ఆమోదంతో అటవీశాఖ అధికారులకు తెలపడం ద్వారా విద్యుత్ లైన్లు ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ లైన్ల ఏర్పాటు సాధ్యం కానీ ప్రదేశాలలో అటవీ శాఖ అధికారుల ఆమోదంతో బావులు త్రవ్వి సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు ద్వారా పోడు సాగుకు నీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. పోడు భూములలో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గిరిజన రైతులకు నీటి సౌకర్యం కల్పించేందుకు గాను విద్యుత్ లైన్ లో ఏర్పాటు సహకరించాలని అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ ను కలెక్టర్ కోరారు. జిల్లాలోని అన్ని మండల అటవీ శాఖ రేంజర్లు అటవీ శాఖ పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టవలసిన పనులను గుర్తించి నివేదికలు అందించటం ద్వారా త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఉపాధి హామీ పథకం లక్ష్యాలను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్ ( నీటి గుంటలు) త్రవ్వకాల కోసం రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ భూముల్లో బోర్ ద్వారా సాగు చేసే రైతులు వివరాలు రేపటిలోగా అందించాలని కలెక్టర్ ఆదేశించారు. బోర్ ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతు వ్యవసాయ భూమిలో కచ్చితంగా నీటి గుంటల నిర్మాణం చేపట్టాల్సిందే అని కలెక్టర్ స్పష్టం చేశారు. జల శక్తి అభియాన్ లో భాగంగా పంచాయతీ పరిధిలోని ప్రతి కార్యాలయాల్లో, పాఠశాలల్లో, రోడ్డు ప్రక్కన ప్రాంతాలు గుర్తించి ఇంకుడు గుంతలు ఎన్ని నిర్మాణం చేపట్టవచ్చు ప్రణాళికలు తయారు చేయాలన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఢిల్లీలో బీసీ మహిళా సదస్సులో ప్రసంగం

**ఖమ్మం - మహా:** చట్టసభల్లో మహిళలతో పాటుగా ఓబీసీ రిజర్వేషన్స్ అమలు చేయాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ అమలు బిల్లు పార్లమెంట్ ఇప్పటికే ఆమోదం తెలిపిన విషయాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేస్తూ, ఇందులో ఓబీసీ మహిళల కూడా న్యాయమైన వాటా కల్పించాల్సిందేనన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంగళవారం జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో మహిళా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో సహచర సభ్యులు కృష్ణయ్య, బీదా మస్తాన్ రావు తదితర ప్రముఖులతో కలిసి ముఖ్య



అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే మహిళలు, బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ తీర్మానాలు చేయించి కేంద్ర ప్రభుత్వానికి అందజేసిన విషయాన్ని ప్రస్తావించారు. జనాభాలో సగ భాగం ఉన్న మహిళలకు, వారిలో సగాని కంటే కూడా ఎక్కువ సంఖ్యలో ఉన్న ఓబీసీ మహిళలకు రిజర్వేషన్స్ అమలు చేయాలనడం న్యాయమైన, ధర్మమైన కోరిక అని ఎంపీ రవి చంద్ర స్పష్టం చేశారు. ఇందుకు దేశ వ్యాప్తంగా జనాభాతో పాటుగా కులగణన, నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంటుందని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఓబీసీలు, అందులోని మహిళలకు రిజర్వేషన్స్ కల్పించే విషయంలో పార్లమెంట్ లోపల, బయట బీఆర్ఎస్ అండగా ఉంటుందని, సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ వద్దిరాజు చెప్పారు. భవిష్యత్ లో ఈ రిజర్వేషన్స్ అమలు కావడం తథ్యమని ఎంపీ రవిచంద్ర ఆశాభావం వ్యక్తం చేస్తూ, వాటిని సద్వినియోగం చేసుకునేందుకు గాను మన పిల్లల్ని బాగా చదివించాలని, వ్యాపార రంగంలో ప్రవేశించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎంపీ వద్దిరాజు బీసీలకు పిలుపునిచ్చారు.

# ఒక్క తడి వస్తే... పంట చేతికి వస్తుంది

**నేలకొండపల్లి, మార్చి 18 మహా:** ఒక్క తడి నిరంతరం వస్తే... పంట చేతికి వస్తుందని..మంగాపురం మేజర్ కాలువ ఆయకట్టు రైతులు వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకొచ్చారు. మండలం లోని



మంగాపురంతండా లో మంగాపురం మేజర్ కాలువలను వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) బీ.సరిత మంగళవారం సందర్శించారు. గ్రామంలోని పంటలను, కాలువల ను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు... మేజర్ కాలువ నీటి సరఫరా ఎలా ఉంది... సాగు నీరు లేక ఏ ఒక్క రైతు కూడ ఇబ్బంది పడొద్దని సూచించారు. నీటి సరఫరా లో ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు. వారబంధీ విధానం వలన ఏమైనా సమస్యలు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కాగా రైతులు మాత్రమ ఈ సీజన్ పంటలు చాలా బాగున్నాయని.. ఒక్క తడి నీటి సరఫరా నిరంతరం ఇస్తే పంటలు చేతికి వస్తాయని...సంతోషం ను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి యం.రాధ, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, ఏఈవో ఈశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి అభివృద్ధికి బాటలు వేసిన ఎమ్మెల్యే

**కారేపల్లి, మహా:** సమస్యల వలయంగా మారిన మండల కేంద్రం కారేపల్లిని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక దృష్టి పెట్టి అభివద్ధికి బాటలు వేశారని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) అన్నారు.



మంగళవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ కారేపల్లిలో అంతర్గతరహదారులు ఆధ్వనంగా మారి ఇబ్బందులు పడుతుంటే ప్రజా సమస్యలను విన్నవించగానే సీసీ రోడ్లు, విద్యుత్ పోల్స్, త్రాగునీటి సమస్యలను ఏడాదిన్నరలోనే పూర్తిచేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కారేపల్లి గ్రామస్తుల ఆదరాభిమానాలను చూరగొంటున్నారన్నారు. ఎమ్మెల్యే నిధుల నుండి రూ.50 లక్షలతో 10 సీసీ రోడ్లు మంజూరు చేశారని చెలిపారు. 20 ఏండ్లుగా విద్యుత్ పోల్స్, లోవోల్టేజీ సమస్యలకు చెక్ పెట్టటానికి నూతన విద్యుత్ లైన్, 70 కరెంట్ పోల్స్, నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారని గుర్తుచేశారు.

# వధువరులను ఆశీర్వదించిన నేతలు

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం రూప్లాతండాలో మంగళవారం జరిగిన వివాహ వేడుకలో సీపీఐ(ఎం), కాంగ్రెస్ నాయకులు పాల్గని వధువరులను ఆశీర్వదించారు. రూప్లాతండాకు చెందిన నూనావత్ హరిదాస్%-%చిన్న, భూక్యా వాల్య%-%సునితల దంపతుల కుమారుడు, కుమార్తెలు బాలాజీ(అశోక్)%-%సాయి ఇందు ల రిసెప్షన్ వేడుకకు హాజరైన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, పీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజులా లు నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు వజ్జా మారావు, కొండబోయిన ఉమావతి, వడ్డూరి వీరబాబు, కాంగ్రెస్ నాయకులు షేక్ తాజుద్దీన్, నునావత్ గన్యా, ఈదర సందీప్, బీఆర్ఎస్ నాయకులు దారావత్‌వికాస్, టీడీపీ నాయకులు భూక్యా రంబాబు, గ్రామపెద్దలు భూక్య రవీందర్, భూక్యా లక్ష్మన్, నునావత్ వెంకన్న, భూక్యా వీరన్న, ఎడ్లపల్లి సైదులు, డేగటి గోపాల్, పూల్‌సింగ్, చంద్రు, సక్రు, తావుర్యా తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వేతనాల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి

**కారేపల్లి, మహా:** గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యం సేవలందిస్తున్న ఆశా కార్యకర్తల వేతనాల పెంపుపై అసెంబ్లీలో తీర్మాణం చేయాలని సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల కు ఫిక్స్‌డ్ వేతనాలు రూ.18 వేలు, పీఎఫ్, ప్రమోషన్, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ వంటి అంశాలపై అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ మంగళవారం కారేపల్లి తహాసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్ కు ఆశావర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో సీఐటీయు కే.నరేంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆశాల సమస్యలపై ఐఏఎస్ అధికారితో కమిటీ వేస్తామని హామీ ఇచ్చిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం తమ మేనిఫెస్టోలో ఆశా వర్కర్ల వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామి ఇచ్చిందని గుర్తుచేసారు. ఈకార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం నాయకులు ఎల్లెబోయిన రాధ, జంగ కళ్యాణి, సరస్వతి, లక్ష్మి,కళావతి, కుమారి, పద్మ, ఆదెర్ల దేవకరుణ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## ప్యాడులు పంపిణీ చేసిన ఇమ్మడి శివ



**చింతకాని,(మహా):** నాగులవంచ గ్రామానికి చెందిన ఇమ్మడి శివ నాగులవంచ గ్రామంలో గల మూడు పాఠశాలలలో పదవ తరగతి చదువుతున్న తుది పరీక్షలకు సన్నద్ధమైన విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలకు సరిపడా సామాగ్రిని అందజేయడం జరిగింది .ఇమ్మడి శివ మాట్లాడుతూ త్వరలో పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెబుతూ మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా ఉన్నత చదువులు చదివి మంచి పేరు తెచ్చుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. నాగులవంచ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, నాగులంచ ప్రభుత్వ పాఠశాల, ఆదర్శ ఉన్నత పాఠశాల, గ్లోబల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## చదువుతోనే సమాజంలో గౌరవం



**ముదిగొండ మహా :** చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని తహశీల్దార్ కొక్కుల సునీత ఎలిజిబెత్ అన్నారు.మండల పరిధిలో న్యూలక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 48 మంది పదవ తరగతి విద్యార్థినిలకు టీ హౌస్ హెూప్ స్వచ్ఛంద సంస్థ వితరణగా అందజేసిన పరీక్షల కిట్టును విద్యాశాఖ అధికారి రమణయ్యతో కలిసి మంగళవారం ఆమె బాలికలకు అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు ఇష్టపడే చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.ఏదైనా సాధించాలని లక్ష్యం ఉన్నప్పుడే,జీవితంలో విజయం వైపు పయనిస్తామన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పి ప్రసన్నకుమార్,ఎస్కే వహీదా సుల్తానా,కెజిబివి ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## ప్రవేట్ కు దీటుగా బోధన



**నేలకొండపల్లి, మార్చి 18 మహా:** కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో బోధన జరుగు తుందని అసిస్టెంట్ మానిటరింగ్ అధికారి (ఏయంవో) రవికుమార్ పేర్కొన్నారు. మండలం లోని అమ్మగూడెం ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రభుత్వం విద్య కోసం అనేక మార్పులు చేస్తుందని అన్నారు. అరిఫిషియల్ విద్య తో మరింత మెరుగైన బోధన అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వెంగళరావు, కాంప్లెక్స్ హెచ్యాం కృష్ణారావు, మాజీ సర్పంచ్ గండు సతీష్, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు టి.గోవిందరావు, మారగాని సత్యనారాయణ, సోసైటీ ఉపాధ్యాక్షుడు అడపాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్ కార్యాలయంను తనిఖీ చేసిన ఆర్డీవో



**నేలకొండపల్లి, మార్చి 18 మహా:** స్థానిక తహశీల్ కార్యాలయం ను మంగళవారం ఖమ్మం ఆర్డీవో నరసింహారావు తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. వివిధ అంశాల పై అధికారులకు, సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఎల్ఆర్ఎస్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బుద్దారం లోని ఓ రైతు ఫిర్యాదు మేరకు భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి తహశీల్దార్ జె. మాణిక్యరావు, డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు,సర్వేయర్ మధన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక కార్యాచరణతో ఉపాధి హామీ పనులు అమలు

### మండలంలో కనీసం 5 ఫామ్ పాండ్లు, 15 రేయిన్ హార్వెస్టింగ్ పిట్ లను నిర్మించాలి

### గ్రామాలలో సామాజిక ఇంకుడు గుంతలు, డ్రెయిన్ నిర్మాణానికి చర్యలు

**ఖమ్మం, మార్చి -18, మహా:** రాబోయే 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణతో ఉపాధి హామీ పనులను జిల్లాలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద కేటాయించిన పనుల లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని అటవీ ప్రాంతాలలో ట్రెంచ్, ఫీల్డ్ చానల్స్, చెరువు కాల్వల పూడిక తీత, మొదలగు పనులను రాబోయే 10 రోజులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఉపాధి హామీ క్రింద చేపట్టాలని, వీటి ద్వారా మన లక్ష్యాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. అటవీ భూములకు బౌండరీ ట్రెంచ్ లు ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ కూలీలకు పని దొరకడంతో పాటు అటవీ భూముల సంరక్షణ, వివాదాలను తగ్గించేందుకు ఉపయోగపడుతుందని, అటవీ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో ట్రెంచింగ్ చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. రైతులను భాగస్వామ్యం చేస్తూ వారికి అవగాహన



కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు. అటవీ ప్రాంతంలో వాటర్ అబ్జర్వింగ్ మొక్కల పెంపకం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. వ్యవసాయ శాఖ క్రింద కొత్త పంట కాలువలు, ఫామ్ పాండ్ల ను గుర్తించి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే మంజూరు చేసి 24 గంటలలో పనులు ప్రారంభించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. భూగర్భ జలాలు తగ్గిపోతున్న ఖమ్మం రూరల్, కూసుమంచి, నేలకొండపల్లి తిరుమలాయపాలెం, వైరా, ఏన్కూర్, సింగరేణి మండలాలలో 15 చొప్పున రేయిన్ హార్వెస్టింగ్ పిట్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో సంప్రదించి ఆసక్తి గల వారి పొలాల్లో ఫామ్ పాండ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని, మండలానికి కనీసం 5 ఫామ్ పాండ్లు ఏర్పాటు కావాలని అన్నారు. జిల్లాలో హార్టికల్చర్ క్రింద పంటలను పెంచేందుకు కూడా ఉపాధి హామీ పథకం వినియోగించుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ క్రింద ట్రెంచింగ్ ఏర్పాటు మంజూరు చేసిన పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నీటిపారుదల శాఖ క్రింద ఫీల్డ్ చానల్స్, నీటి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. ప్రతి మండలంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 20 స్థలాలు, హార్టికల్చర్ పరిధిలో 20 స్థలాలు , వ్యవసాయ శాఖ తరపున రెయిన్ హార్వెస్టింగ్ పిట్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. మనం నేడు చేపట్టే కార్యాచరణ ద్వారా భవిష్యత్తులో భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.

# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్..

**సత్తుపల్లి - మహా:** దొంగతనాలకు కొత్త రూపం ఇస్తూ, అత్యాధునిక పద్ధతుల్లో లూటీ సాగిస్తున్న అంతరాష్ట్ర దొంగ తిరువీదుల సురేందర్ (35)ని పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ వివరాలను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వెల్లడించారు. నిందితుడి నుండి భారీ మొత్తంలో దొంగిలించిన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని, అతనిపై పలు జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా పునఃసమీక్షిస్తున్నామని తెలిపారు. తిరుపతి నుంచి తన నేరజీవితాన్ని ప్రారంభించిన ఈ నిందితుడు, ఆఫ్‌లైన్ గూగుల్ మ్యాప్ మార్కింగ్ ద్వారా లక్ష్యాలుగా ఎంచుకుని దొంగతనాలు నిర్వహించేవాడు. 2024 నవంబర్ 25న రాజమండ్రి జైలు నుండి బెయిల్‌పై విడుదలైన ఈ నేరస్తుడు, కేవలం మూడు నెలల్లోనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఏడు జిల్లాలలో 43 చోరీలకు పాల్పడ్డాడు. సురేందర్ అత్యంత తెలివైన నేరస్తుడిగా పేరుగాంచాడు. 90 కేసుల్లో నిందితుడిగా ఉన్న ఈయన, తన నేరాలను పకడ్బందీగా రచించి అమలు చేస్తాడు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, దొంగతనాల కోసం ముందుగా హౌజ్‌లాకింగ్ పాయింట్లను గూగుల్ మ్యాప్‌లో గుర్తించేవాడు. ఆఫ్‌లైన్ లోకేషన్ సేవలను వినియోగించి, తన లక్ష్యాలను ఖచ్చితంగా ఎంచుకునేవాడు.



### మూడునెలల్లో 43 చోరీలు

కేవలం మూడు నెలల వ్యవధిలోనే అతడు రెండు రాష్ట్రాల్లో 43 చోరీలకు పాల్పడి, 45 లక్షల రూపాయల విలువ గల 461 గ్రాముల బంగారం, 424 గ్రాముల వెండి ఆభరణాలను అపహరించాడు. తన దొంగతనాలను గుట్టుగా ఉంచేందుకు, అపహరించిన ఆభరణాలను శ్మశానవాటికలో పాతిపెట్టడం అతడి ప్రత్యేకమైన వ్యూహం.

### కానిస్టేబుల్‌పై కత్తితో దాడి

ఇటీవల ఖమ్మం జిల్లా సత్తుపల్లి బస్టాండ్ వద్ద పోలీసుల కళ్లుగప్పి తప్పించుకునేందుకు ప్రయత్నించిన సురేందర్, కానిస్టేబుల్ నరేష్‌పై కత్తితో దాడిచేసి పరారయ్యాడు. ఈ ఘటన అనంతరం పోలీసులు అతడి ముమ్మర అన్వేషణ మొదలుపెట్టి, ఆఖరికి అతణ్ని పట్టుకోగలిగారు.